# మోడల్ పేపర్ - I

# తెలుగు పేపర్-1(A)

సమయం: గం.2:45 ని మార్కులు: 40

**పార్ట్ - A & B**

**పార్ట్ - A**

I అవగాహన - ప్రతిస్పందన 12 మా

1 అ) ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థం రాయండి 1×4=4 మా

అ. ''శివ రాజంతట మేల్కుసుంగు c దెరలో స్నిగ్ధాంబుద చ్ఛాయలో
నవ సౌదామినిఁబ్రోలు నాయవన కాంతా రత్నమున్ భక్తిగా
రవముల్ వాఱగ జూచి పల్కె ''వని తారత్నంబులీ భవ్య హైం
దవ భూజంగమ పుణ్య దేవతలు మాతా! తప్పు సైరింపుమీ''.

(లేదా)

ఆ ''పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండి పుదిచ్చినంతలోc
దిట్టక దీన దేహులను తేటగ లాలన చేసి యన్నమున్
బెట్టు వివేకి మానసము c బెంపొనరించుచు నూరకుండినన్
గుట్టుగ లక్ష్మి c బొందు దరిగొండ న్నసింహ! దయాపయోనిధీ!''

2. ఆ) ఈ క్రింది వాటిలో ఒక పద్యాన్ని పాద భంగము లేకుండా పూరించి భావాన్ని రాయండి 1×4=4 మా

అ. ''వడిగొని టేకులుప్పతిల ..... ....... ............ ................. ..............
........... ................. ................ ................. ............... ............
........... ................. ................ ................. .......... ................
................ .................... .................... నిండు వెన్నెలన్''.

(లేదా)

ఆ.'' వేద పురాణ శాస్త్ర ........ ........... .. .......... .......... ..............
........... ................. ................ ................. .................. ..
........... ................. ................ ................. ...... ........... ..
........... ................. ................ ....ఘల్లు ఘల్లనన్''

3) కింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4 × 1 = 4 మా

కిష్కింధకు రాజుగా సుగ్రీవుడు, యువరాజుగా అంగదుడు పట్టా భిషిక్తులయ్యారు. కాలం గడుస్తూన్నది. శరత్కాలం వచ్చింది. సీతాన్వేషణ కార్యభారాన్ని సుగ్రీవుడికి గుర్త చేశాడు. హనుమంతుడుతదనుగుణంగా సేనలను సమీకరించమని సేనాపతి అయిన నీలుణ్ణి ఆజ్ఞాపించాడు. ఇది శ్రీరాముడికి తెలయదు. లక్ష్మణుణ్ణి పిలిచి సుగ్రీవుడి దగ్గరికి

వెళ్ళమన్నాడు.

ప్రశ్నలు

1. హనుమంతుడు సుగ్రీవునికి ఏమి గుర్తు చేశాడు?
2. సుగ్రీవుని సేనాపతి ఎవరు?
3. కిష్కింధకు రాజు ఎవరు?
4. సుగ్రీవుడి దగ్గరికి శ్రీరాముడు ఎవర్ని వెళ్ళమన్నాడు?

**II** స్వీయరచన **18 మా**

(అ) ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. $4 \times 2 = 8$ మా

1. 'మాతృభావన' పాఠ్యభాగకవి గురించి రాయండి?
2. 'సముద్రలంఘనం' పాఠ్యాంశ నేపథ్యాన్ని వివరించండి?
3. అమరావతిలోని శిల్పాల గొప్పతన మేమిటి?
4. వ్యాసుని కోపము వల్ల అనర్థం ఏమి జరిగింది?

(ఆ). కింది వాటిలో ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాలలో జవాబులు రాయండి. $2 \times 5 = 10$మా

1. కవి వెన్నెలను వర్ణించిన విధానాన్ని

(లేదా)

హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు?

2. 'పల్లెటూళ్ళు ప్రశాంత జీవితానికి పుట్టిళ్ళు' దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి?

(లేదా)

కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని, గొప్ప దనాన్ని సొంత మాటల్లో రాయండి?

## పార్ట్ – B

సమయం: 30 ని మార్కులు: 10

**I** క్రిందివాటికి సరియైన జవాబులను గుర్తించండి. 20 × 1/2 = 10 మా

1. 'అంబుదం' అంటే అర్థమేమిటి? ( )
   1. మేఘం 2. రాగం 3. నది 4. వంక

2. 'స్వర్ణం' అంటే అర్థమేమిటి? ( )
   1. రాగి 2. ఇత్తడి 3. బంగారం 4. వెండి

3. తీరు, విధము, రీతి పర్యాయపదాలను తెలుపునది. ( )
   1. రాగము 2. యోగము 3. భోగము 4. పద్ధతి

4. 'నభము, దివి' అను పర్యాయ పదాలను తెలుపునది ( )
   1. ఆకాశం 2. భూమి 3. నక్షత్రము 4. కొండ

5. 'ఆజ్ఞ' పదానికి వికృత పదమేది? ( )
   1. కాన 2. జాన 3. ఆన 4. వాన

6. 'గొబ' పదానికి ప్రకృతి పదమేది? ( )
   1. గూబ 2. గుబ్బ 3. గుహ 4. గేహం

7. 'కర్మకారునిచే చేయబడినది' అనే వ్యుత్పత్త్యర్థం దేన్ని సూచిస్తుంది. ( )
   1. కర్మాగారం 2. కార్ముకం 3. కారాగారం 4. ఆకారం

8. 'గృహమును ధరించునది' అనువ్యుత్పత్త్యర్థమును సూచించునది. ( )
   1. పురంధ్రి 2. సైరంధ్రి 3. వాసంతి 4. జయంతి

9. 'పాదము, గీతి' అను నానార్థములను ఇచ్చు పదమేది? ( )
   1. భరణము 2. మరణము 3. చరణము 4. కరణము

10. కోతి, ఇంద్రుడు, విష్ణువు నానార్థాలను సూచించు పదం ( )

1. గిరి 2. హరి 3. విరి 4. ఝరి

11. 'వాఙ్మయం' పదాన్ని విడదీయండి? ( )

1. వాగ్+యయం 2. వాఙ్+మయా 3. వాక్+మయం 4. ఏదీకాదు

12. 'మదోన్మాదము'లో ఏ సంధి కలదు? ( )

1. సవర్ణ దీర్ఘ సంధి 2. గుణసంధి 3. అత్వ సంధి 4. ఇత్వ సంధి

13. 'విద్య చేత అధికులు' లో ఏ సమాసం ఉంది? ( )

1. ద్విగువు 2. రూపకం 3. తత్పురుషం 4. కర్మధారయం

14. 'నలుగీతలు' లోని సమాసం ఏది? ( )

1. బహువ్రీహి 2. కర్మధారయం 3. రూపకం 4. ద్విగువు

15. ఆరు ఇంద్ర గణములు, రెండు సూర్య గణములు వచ్చుపాదమేది? ( )

1. ఆటివెలది 2. తేట గీతి 3. సీసం 4. కందం

16. చంపక మాల పద్యానికి వచ్చు గణములు ఏవి? ( )

1. భరనభభరవ 2. నజభజజజర 3. మసజసతతగ 4. ఏదీ కాదు

17. 'మా పొలంలో బంగారం పండింది' ఇందులో ఏ అలంకారం ఉంది ( )

1. రూపకం 2. ఉపమాలంకారం 3. అతిశయోక్తి 4. ఏదీ కాదు

18. 'UIU' లు వచ్చు గణమేది? ( )

1.భగణము 2. రగణము 3.తగణము 4. మగణము

19. 'మత్తేభం' పద్యానికి యతి స్థానం ఎన్నవ అక్షరం ( )

1. 20 2. 14 3. 12 4. 11

20. 'య' గణానికి వచ్చు లఘు గురువుల క్రమమేది? ( )

1. UUI 2. UIU 3. IUU 4. UUU

--x--

| | |
|---|---|
| 1) ఎంట్రప్రిన్యూర్ ఒక వ్యక్తి<br>2) ఎంట్రప్రిన్యూర్ పరిపాలనీ కర్త.<br>3) ఎంట్రప్రిన్యూర్ రిస్కేను భరిస్తాడు.<br>4) ఎంట్రప్రిన్యూర్ నవకల్పన కర్త.<br>5) ఇతడు ఉత్పత్తికారకాల సమ్మేళన పరుస్తాడు.<br>6) ఎంట్రప్రిన్యూర్ నాయకుడు<br>7) ఎంట్రప్రిన్యూర్ ప్రారంభకుడు, చొరవ తీసుకొనే వ్యక్తి. | 1) ఎంట్రప్రిన్యూర్ షిప్ ఒక కార్యచరణ ప్రణాళిక<br>2) ఎంట్రప్రిన్యూర్‌షిప్ అనేది ఒక పరిపాలనాంశం<br>3) ఎంట్రప్రిన్యూర్‌షిప్ రిస్కుతో కూడిన చర్య<br>4) ఎంట్రప్రిన్యూర్‌షిప్ నవకల్పన ప్రక్రియ<br>5) ఎంట్రప్రిన్యూర్‌షిప్ అనేది ఉత్పతి కారకాల వినియోగ ప్రక్రియ<br>6) ఎంట్రప్రిన్యూర్‌షిప్ అనేది నాయకత్వమే<br>7) ఎంట్రప్రిన్యూర్‌షిప్ అనేది సంస్థను ప్రారంభం చేయడం, చొరవ తీసుకొనే చర్య |

| స్థిరవాయిదాల పద్ధతి | తగ్గుతున్న నిల్వల పద్ధతి |
|---|---|
| 1) ప్రతి సంవత్సరం తరుగుదల మొత్తం స్థిరంగా ఒకే విధంగా ఉంది. | 1) ప్రతి సంవత్సరం తరుగుదల మొత్తం తగ్గుతూ ఉంటుంది. |
| 2) ప్రతి సంవత్సరం ఆస్తి కొన్న ఖరీదు మీద తరుగుదలను లెక్కిస్తారు. | 2) మొదటి సంవత్సరం ఆస్తి కొన్న ఖరీదు మీద తరువాత సంవత్సరాలలో తగ్గు తున్న నిల్వల మీద తరుగుదలను లెక్కిస్తారు. |
| 3) ఈ పద్ధతిలో తరుగుదల రేటును నిర్ణయించడం తేలిక | 3) ఈ పద్ధతిలో తరుగుదల రేటుని నిర్ణయించడం కష్టం. |
| 4) ఆదాయపు పన్ను చట్టం 1961 క్రింద గుర్తింపు పొంద లేదు. | 4) ఆదాయపు పన్ను చట్టం 1961క్రింద గుర్తింపు పొందింది. |
| 5) తరుగుదల, మరమ్మత్తు ఖర్చులు కలిపి లాభనష్టాల ఖాతాకు ఖర్చుగా రాసే మొత్తం ప్రతి సం॥ ఒకే విధంగా ఉంటుంది. | 5) తరుగుదల, మరమ్మతు ఖర్చులు కలిపి లాభనష్టాల ఖాతాకు ఖర్చుగా రాసీ మొత్తం ప్రతి సం॥ అసమానంగా ఉంటు |
| 6) ఆస్తి విలువను సున్నాకుగానీ, తుక్కు విలువకు సమానంగా గానీ తగ్గించవచ్చు. | 6) ఆస్తి విలువ సున్నాకు సమానంగా తగ్గిపోదు. |

| వ్యవహార నివేదిక | ఆస్తి అప్పుల పట్టీ |
|---|---|
| 1) ముఖ్య ఉద్దేశం సంవత్సర ప్రారంభపు, ముగింపు మూలధనాలను కనుక్కోవడం | 1) సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితిని కనుక్కోవడం |
| 2) కొన్ని ఆవర్జా ఖాతాలు, అంచనాల ఆధారంగా తయారు చేస్తారు. | 2) ఇది ఆవర్జా ఖాతాల ఆధారంగా మాత్రమే తయారు చేయబడుతుంది. |
| 3) వ్యవహారాల నివేదికను సంస్థ ఆర్థిక పరిస్థితికి ఋజువుగా కోర్టు అంగీకరించదు. | 3) ఆస్తి అప్పుల పట్టీని సంస్థ ఆర్థికస్థితికి ఋజువుగా కోర్టు అంగీకరిస్తుంది. |
| 4) అప్పులపై ఆస్తుల మిగులును మూలధనంగా నిర్ధారిస్తారు. | 4) ఆవర్జాలో మూలధనం ఖాతాని తయారు చేసి నిల్వను నిర్ధారిస్తారు. |